

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన డీఎల్పీఓ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని స్థానిక పాత జాతీయ రహదారిలో మంగళవారం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను టెక్కలి డివిజనల్ డిఎల్పిఓ ఐవి రమణ పర్యవేక్షించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడికి అక్కడే నీరు నిలిచిపోవడంతో, ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి ఉండడాన్ని ఆయన గమనించి వెంటనే సిబ్బందిని పిలిపించి దగ్గరుండి పారిశుద్ధ్య పనులు పరిశుభ్రం చేయించారు. ప్రతిరోజు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, కుప్పల కుప్పలుగా ఎక్కడ ఉన్నా సహించేది లేదని ఈవో శ్రీనివాసరావుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఈవో ఏ.శ్రీనివాసరావు, పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నీవు శుద్ధ పూసవైతే జ్యూడిషియల్ ఎంక్వైరీ కోరాలి

వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : వారం రోజులు నుంచి ప్రిన్సిపాల్ కేజీబీవీ ఒంటరి దళిత మహిళ మీడియా ముందు ఎమ్మెల్యే ఇబ్బంది పెట్టారని ఆవేదన చెందితే ప్రతిపక్షంగా ఆమెకు మద్దతు ప్రకటించిన మాపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తానని భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని నీవు శుద్ధ పూస అయితే చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లి నాపై ఇన్ని ఆరోపణలు వచ్చాయని వాటిని నిరూపించుకోవడానికి జ్యుడీషియల్ ఎంక్వయిరీ కోరాలేగాని ప్రివిలైజ్ పేరు చెప్పి ఎవరి హక్కులు హరిస్తావని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం ఆమదాలవలస వైయస్సార్సీపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీ పర్యటన ముగించుకొని తర్వాత విషయాలని నిజా నిజాలు తెల్సుకొని మాట్లాడలే కానీ వ్యక్తులను కించపరిచి వారి ప్రాథమిక హక్కులను హరించే విధంగా ఎమ్మెల్యే కూన రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేయడం ఎవరిని నమ్మించడానికి అని నిలదీశారు. నీ అధిష్టానం దగ్గర మెప్పు పొం దేందుకు మిగిలిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేయటం సమంజసం కాదన్నారు. దళిత మహిళపై లేనిపోని నిందలను మోపుతున్నారని, బదిలీ చేస్తూ ఆమె పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని వైయస్సార్సీపి నాయకులు పైన ఆగ్రహం వ్యక్తం చేయడం మంచిది కాదని హితవుపలికారు. ఆముదాలవలస నియోజకవర్గం పరిధిలో ఒంటరి మహిళలలను లోబర్చుకోవడం టీడీపీ నేత ఎమ్మెల్యే రవికుమార్ కు కొత్తేమి కాదని ఎద్దేవా చేశారు. సాయంత్రం తరువాత సమీక్షలు నిర్వహించే ప్రివిలైజ్ హక్కు ఏ బిజినెస్ రూల్ ప్రకారం వర్తిస్తుందో ఎమ్మెల్యే వివరించాలన్నారు. చట్టం తెలియని వారి దగ్గర మాట్లాడుకోవాలి కానీ, ప్రజల ప్రాథమిక హక్కు కంటే నీ ప్రివిలైజ్ హక్కు పెద్ద విశేషమేమీ కాదన్నారు. రాజ్యాంగం చట్టం తెలుసుకుని మాట్లాడాలన్నారు. అధికారులపై ప్రజలు ఫిర్యాదులు చేస్తే వారిపై అధికారులకు తెలియజేసిన అంత వరకే నీ బాధ్యతని గుర్తు చేశారు. అలాగే ఏడాది కూటమి పాలనలో ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో 150 మంది చిరుద్యోగులను తొలగించి వారి కుటుంబాల్లో చీకటి నింపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కాలేజ్ లో ఉద్యోగిని తొలగించాలని లెటర్ ఇవ్వటం పై కోర్టును ఆశ్రయిస్తే మీ ఎమ్మెల్యే గిరి ఏమవుతుందో నీకు తెలియదా అన్నారు. చేపల చెరువులో వచ్చిన 18000 తో గ్రామాభివృద్ధికి వినియోగించకుండా హెచ్చి బండి కొని నీ రాజకీయ ప్రస్థానం ప్రారంభించామని, మీ గ్రామంలో ఇంకుడు గుంతల తల్లి నీ తల్లి ఖాతాలో ఆ మొత్తాన్ని జమ చేసి ఆ డబ్బు ఏం చేశావు, ఉపాధి హామీ కూలీల శ్రమను దోచుకుని సుమారు రెండు కోట్ల రూపాయలు నొక్కేసావు కదా వీటి పైన దర్యాప్తు నిర్వహించుకుందామా అన్నారు. అక్కడి నుండి 2014లో గెలిచిన తర్వాత నీ భూ దందా వెన్నెలవలసలు 100 ఎకరాల భూమిని కాల్ చేయాలని ఎత్తిరించటం ప్రజలకు తెలియవా అని అన్నారు. 24 లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నీ లిక్కర్ ఇసుక భూదందాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఘటనలను గుర్తు లేవా అన్నారు. నవభారత్ వద్ద రెండు ఎకరాల చెరువు గర్భాన్ని కాజేసిన సంగతి నీకు తెలియదా అని నిలదీశారు. నీవు నిబద్ధత కలిగిన వ్యక్తివే అయితే నీపై వచ్చిన ఆరోపణలన్నీ ముఖ్యమంత్రి కి లెటర్ ద్వారా తెలియజేసి జ్యూడిషియల్ ఎంక్వయిరీ కోరాలని అందులోని సచ్చీ లతను నిరూపించుకోవాలని తెలిపారు. నేను చదువుకునే డిగ్రీలు అన్నింట్లోనూ మెరుగైన ఫలితాలు తోనే పట్టా పొందానని నాకు ఏ కోణంలో చదువుకు సహకరించారు చెప్పాలని ఎమ్మెల్యే ఏమైనా బ్రోకరా అని ప్రశ్నించారు. నా పట్టాల్లో భోగస్ ఉంటే అధికారంలో ఉన్నావు గనుక దర్యాప్తు చేసి తెలుసుకోవాలని సవాల్ చేశారు. మనుషులను చులకన చేసి మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలని, లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గం స్థాయి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, బెవర మల్లేశ్వరరావు, ఖండాపు గోవిందరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, డి.శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు, పొందూరు కు చెందిన నాయకులు బూజు మండలానికి చెందిన నాయకులు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

సొండిపూడి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మందస : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పొగాకు వ్యతిరేక సంతకాల సేకరణ జిల్లా స్థాయి పోటీలో మందస మండలం సోండి పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోనారి. విజయ, తెలుకల. హర్షిత, దివిలి. నిఖిత, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించి మందస మండలానికే గర్వకారణంగా నిలిచారు. కోనారి విజయ్ 550 సంతకాలు సేకరించి ముందంజలో ఉండడం గమనించ దగ్గ విషయం. ఈ పాఠశాల విద్యార్థులు ఆయా గ్రామాలు తిరుగుతూ పొగాకు వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచి...ఇక ముందు మేము పొగాకు జోలికి వెళ్ళమని... ప్రమాణం చేయించి,వారి నుంచి సంతకాలు సేకరించారు . ఇందుకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజేతలైన ముగ్గురు విద్యార్థులకు మల్టీపర్పస్ బ్యాగులను బహుకరించారు. గెలుపొందిన చిన్నారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ సాల్మన్ మరియు సిబ్బంది అభినందించారు.

ప్రకృతి వ్యవసాయం చేసే రైతులతో కషాయం చేయించాలి

ప్రకృతి వ్యవసాయం జిల్లా అడిషనల్ డీపీఎం, ధనుంజయ్

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజక వర్గం లోని నరసన్నపేట, పోలాకి, జలు మూరు, సారవకోట మండలాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో వరి పంటలకు పురుగులు సోకకుండా కషాయం తయారు చేయించాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా అడిషనల్ డిపిఎం, ధనుంజయ్ అన్నారు. బుధవారం స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉన్న రైతు సేవా కేంద్రంలో నాలుగు మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వరి పంటలో ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్న గ్రామాల్లో రైతాంగానికి ఘనజీవామృతం, ద్రవజీవామృతం, నీమాస్త్రం, జిల్లేడు ద్రావణం, పంచగవ్య వంటి ద్రావణాలు ఎలా తయారుచేయాలో నేర్పించాలని తెలిపారు. అంతేకాకుండా రైతులతో వరి పొలాల గట్లపై బంతి, కంది, ఇతర కూరగాయలు నాటించాలని, తద్వారా పురుగులు, తెగులు రాకుండా వరి పంట అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ట్రైనింగ్ ఎన్ఎఫ్ఏ, గోవిందరెడ్డి, శివాజీ, నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్, తోట రమణ, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, కే.రాజేశ్వరమ్మ, బి.సీతారామయ్య, డి.మేరి, ఏ.తారకరామారావు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఢిల్లీరావు మృతి ఉద్యమాలకు తీరని లోటు

విశాలాంధ్ర - పలాస : విశాఖ ఉక్కు కార్మిక నాయకుడు కామ్రేడ్ బత్తిని ఢిల్లీరావు మృతి కార్మి కులకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసి రావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మోహన్ రావు అన్నారు.బుధవారం పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో ఢిల్లీరావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతి తెలియజేశారు. అనంతరం తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఢిల్లీరావు తన యావత్ జీవితాన్ని కార్మిక వర్గంకు అంకితం చేశాడని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ కార్యదర్శిగా పనిచేస్తూ కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని గంగవరం పోర్టు ఉద్యమంలో 40 రోజులు పాటు జైల్లో ఉన్నారని ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ సంతాప సభలో సీఐటీయూ నాయకులు యన్ గణపతి, ప్రజా సంఘాల నాయకులు టి.రాజు, తాతరావు,యం జీవనరావు, బొడ్డు సింహాద్రి, పి.లక్ష్మణరావు, పి గీతమ్మ, బి.పాపారావులతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దోమలు లేని సమాజం, ఆరోగ్యకరమైన భవిష్యత్తు

విశాలాంధ్ర - పోలాకి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలాకి పరిధిలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి డా.నల్లి రవికుమార్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి పరిశోధకులపై పోలాకి పుర వీధుల్లో అవగాహనర్యాలీ జరిపారు. ప్రతి ప్రతి ఏడాది ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా దోమల నుండి వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. నల్లి రవికుమార్ మాట్లాడుతూ 1897 ఆగస్టు 20న, సర్ రోనాల్డ్ రాస్ ఆడ ఎనాఫిలస్ దోమ మలేరియా వ్యాధికి కారణమని కనుగొన్న ఈ సంఘటనను గుర్తుచేసుకోవడానికి ఈ రోజును దోమల దినోత్సవంగా జరుపు కుంటారనీ ప్రపంచాన్ని వణికిస్తున్న దోమల ద్వారా సంక్రమించే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా, ఫైలేరియా, జపనీస్ ఎన్సెప లైటిస్, జికా వైరస్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దోమల నివారణకు కలుషితమైన నీటి వినియోగాన్ని నివారించడం నీటి నిలువలను శాస్త్రీయంగా పరిష్కరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రభుత్వం వారు పగడ్బందీగా అమలు చేసే ఫ్రైడే ఫ్రైడే, వెక్టార్ కంట్రోల్ హైజిన్ మరియు నేషనల్ వెక్టార్ కంట్రోల్ డిసీజెస్ ప్రోగ్రాం లను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ఈ వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

ఎరువులు వినియోగంపై రైతులకు శాస్త్రవేత్తలు సూచనలు

విశాలాంధ్ర - జలుమూరు : ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు అవసరమైన మోతాదులను ఎరువులు వినియోగించాలని ఆందోళన వలస శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. బుధవారం కిన్నెరవాడతలో ప్రధానమంత్రి రాష్ట్ర విజ్ఞాన వికాస కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు అవసరమైన మోతాదులను వినియోగించుకోవాలని ఆనాడే అనుకున్న విధంగా పంట దిగుబడిలో వస్తాయని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వ్యవసాయ సహాయక సంచాలకులు ఎల్వి మధు రైతులు దుక్కి నుండి కోత వరకు అధికారులు చూసిన పాటిస్తే అనుకున్న ఈ కార్యక్రమంలో సారవకోట వ్యవసాయ అధికారి ఎస్ వెంకట్రావు స్థానిక వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పిల్లలపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని, దీని పట్ల అప్ర మత్తంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. మండలం పొన్నాడ కేజీబీవీలో మంగళవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక లు బాధ్యతలు తెలుసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమం కేజీబీవీ ప్రిన్సిపాల్ సూర్యకళ, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మా మాణికేశ్వరి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వితరణ

విశాలాంధ్ర - కవిటి : తలతంపర గ్రామానికి చెందిన జోడీ బిసాయి గత కొన్ని రోజులుగా లీవర్ క్యాన్సర్, టీబీతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కవిటి మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన మా మాణికేశ్వరి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు బుధవారం ఆ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మరికొంత మంది దాతలు ఆర్థికంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మా మాణికేశ్వరి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం, రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : నియోజకవర్గలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ కోరారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇచ్ఛాపురం జాతీయ రహదారి బాహుదానది వంతెనపైన వున్న పాత బ్రిడ్జి నిర్మాణం, ఒడిషా సరిహద్దు రోడ్లు చీకటి రోడ్డు, జరడా రోడ్డు గోతులు మయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటి మరామత్తులకు,ఉద్దానం మంచినీటి పథకం విధుల నుండి కాంట్రాక్టు ఉద్యోగులకు తొలగించిన వారికి న్యాయం చేయాలని, నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎంపీ రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారని కేంద్రం నిధులు మంజూరు చేసిన వెంటనే ఆయా పనులు చేపడతామని తెలిపారు.

తాళ్లభద్ర హైస్కూల్‌కు ఫ్యాన్ల వితరణ

విశాలాంధ్ర - పలాస : విద్యతో పాటు పర్యావరణాన్ని కూడా విద్యార్థులు కాపాడాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల తాళభద్ర హైస్కూల్ కు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లు మరియు మొక్కలను అందజేసారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు పర్యావరణం పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. మనిషికి కావలసిన ఆక్సిజన్ మార్కెట్లో కొనుక్కోకుండా ఉండాలంటే మొక్కలు నాటాలని అన్నారు. విద్యార్థులు జన్మదిన సందర్భంగా నిర్జీవమైన ప్లాస్టిక్ బహుమతులు కంటే స్కూలుకు మొక్కలను దానం చేయాలని కోరారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు గోపికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధి జరగాలంటే పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు సహకారం చాలా అవసరమని తెలియజేశారు. విద్యా ర్థులు విలువైన సమయాన్ని చదువుపై దృష్టి పెట్టాలని మొబైల్ ఫోన్, టీవీకి దూరంగా ఉండా లని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ కార్యదర్శి బి.తిరుమల, గ్రీన్ ఆర్మీ సభ్యులు యువజన నాయ కులు నక్క అనిల్ కుమార్ నగిరి లక్ష్మి ఉపాధ్యాయులు మాధవిలత విద్యాసాగర్, జయప్రద, లోక నాథం, శ్రీదేవి హేమావతి, సాహితీ, వేదవతి శంకర్రావు, ధనలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమే

ఆంధ్రప్రదేశ్ బీసీ యాదవ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇప్పిలి జగదీశ్వరరావు

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమేనని ఆంధ్రప్రదేశ్ బీసీ యాదవ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇప్పిలి జగదీశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2024 ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ ప్రధానమైన హామీలు అన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజలకు అండగా నిలుస్తుందని కూటమి ప్రభుత్వమేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం గెలిచిన తర్వాత ముందుగా 4000 రూపాయలు పెన్షన్, పేద కుటుంబాల గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేశారని, ప్రతి విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పిస్తూ కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది తల్లిల ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా 13 వేల రూపాయలు అందజేసినట్లు గుర్తు చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని ఇస్తున్న పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ ద్వారా మూడు విడతల రూపంలో రాష్ట్రానికి సంబంధించి 5000 వేల రూపాయలు, కేంద్రానికి సంబంధించి 2000 వేల రూపాయలు చొప్పున 7000 రూపాయలను రైతులు ఖాతాలలో వేసిన గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కొనియాడారు. అలాగే ఇటీవల మహిళల ప్రయాణించే సమయాలలో ఇబ్బందులు పడకూడదని గ్రహించి ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారని గుర్తు చేశారు. ఒకపక్క ప్రభుత్వ సంక్షేమాలు 90 శాతం పూర్తి చేసి, మరోపక్క ప్రతి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలు కష్టాలను తీరుస్తున్నది కూటమి ప్రభుత్వ నాయకులేనని ప్రజలు దీనిని గమనించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, అలాంటి వైసిపి నాయకులు నేడు చెపుతున్న అబద్ధపు మాటలను పక్కన పెట్టి నిజమైన అభివృద్ధి సంక్షేమం అందజేస్తున్న నాయకులు వెంట, ప్రభుత్వాలు వెంట ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వ నాయకులు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు.

మట్టిగణపతిపై అవగాహన

విశాలాంధ్ర - సోంపేట : పట్టణంలోని సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులకు రానున్న వినాయక చవితికి మట్టిగణపతి పూజలపై అవగాహన కల్పించారు. రిటైర్డ్ వైద్యులు డాక్టర్ ఈ.లక్ష్మీనారాయణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మట్టి గణపతి వలన పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదని పేర్కొన్నారు. స్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులు వాడిన గణపతి బొమ్మలు ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీరాం పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన మహిళ అరెస్టు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : పట్టపగలు సినీ పకీలో మోటార్ బైక్‌పై ఒక మహిళ వచ్చి చోరీకి పాల్పడాలనుకునే మహిళ ఇంట్లోకి వెళ్లి ఇంట్లో మహిళ తలపై కొట్టి గాయపరిచి మరల బైకుపై పరారైన మహిళ వసుంధర చెక్ పోస్ట్ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహిస్తున్న క్రమంలో మహిళను పట్టుకొని అరెస్టు చేసి కోర్టుకు తరలించామని స్థానిక పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 14వ తేదీన మండలంలో గల పట్టుపురం గ్రామంలో అంబలి కాంచన అనే మహిళ ఇంటిలో ఒరిస్సాకు చెందిన గుర్తు మహిళ చోరీ చేసే ప్రయత్నంలో అంబల కాంచన తలపై చెక్కతో రక్తముడేలా కొట్టి గాయపరిచి మోటార్ బైక్ పై పారిపోయింది. దీనిపై కాంచిన స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దాడి చేసిన మహిళ గూర్చి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 19వ తేదీ మంగళవారం వసుంధర చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న నేపథ్యంలో చోరీకి పాల్పడిన మనుజ మల్లిక్ ను మెలియాపుట్టి పోలీసులు పట్టుకొని ప్రశ్నించగా ఎవరూ లేని సందర్భం చూసుకొని పట్టుపురం గ్రామంలోని అంబల కాంచన ఇంట్లో చోరీకి పాల్పడినట్లు మనుజ మల్లిక్ తెలియజేసిందని పోలీసులు తెలియజేస్తూనే, ఆమెను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలియజేశారు. చోరీ సమయంలో ఆమె ఉపయోగించిన స్కూటీ, దాడికి పాల్పడిన కర్రచెక్క, అదే విధంగా ఆమె ధరించిన గురఖాను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావులు తెలియపరిచారు.

మానసిక వికలాంగుల సేవలో మనోబంధు

విశాలాంధ్ర - సోంపేట : మానసిక వికలాంగులకు సోంపేట ప్రాంతం నుంచి విశాఖ పట్నం వరకు తీసుకు వెళ్లి అక్కడ వైద్య సేవలు అందిస్తూ మనోబంధు స్వచ్ఛంద సంస్థ తమ సేవానిరతిని చాటుకుంటుంది. దీనిలో భాగంగా మనో బంధు ఉత్తరాంధ్ర కన్వీనర్ ఢిల్లీరావు ఆధ్వర్యంలో బారువ, వజ్రపుకొత్తూరు మండలం పల్లి సారధి తదితర గ్రామాల నుంచి ముగ్గురు మానసిక రోగులను విశాఖ మెంటల్ ఆసుపత్రికి బుధ వారం తీసుకు వెళ్లారు. వైద్యులు పరిశీలించి ఇద్దరు రోగులను ఇన్‌ఫేషెంట్లుగా చేర్చుకున్నట్లు ఢిల్లీ రావు తెలిపారు. అలాగే వైద్య సేవలు పొందుతున్న రోగులను ఢిల్లీరావు వాళ్ల కుటుంబ సభ్యులకు అప్పగించగా కొందరి రోగుల కుటుంబ సభ్యులు లేకపోవడంతో విశాఖ రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించారు.

విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు వితరణ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం ముత్యాలపేట మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుడు పి. వెంకట రమణ 50 స్టీల్ ప్లేట్లు వితరణగా అందజేశారు. ఉపాధ్యాయుడు పి వెంకట రమణ పిల్లలకు భగవద్గీత పద్యాలు బోధిస్తూ విద్యార్థులకు 50 స్టీల్ ప్లేట్లు అందించటం అభినందనీయమని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ లక్ష్మి, శివ, హారిక, నాగమణి,విద్య కమిటీ ఛైర్మన్ వి రాజేష్, ఎస్ఎంసి సభ్యులు పి.వెంకట రావు, పి.పద్మనాభం, ఎండిఎం ఏజెన్సీ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వంశధార జలాలు ఇచ్ఛాపురం వరకు అందించేందుకు కృషి చేయండి

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు వినతి

విశాలాంధ్ర - మందస : నాలుగు దశాబ్దాల కాలం నుండి రైతులు నిరీక్షస్తున్న వంశధార సాగు జలాలు పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలకు అందించేందుకు కృషి చేయాలని విశ్వధార సాగునీటి సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం శ్రీకాకుళం పర్యటనకు వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలైన పలాస, ఇచ్ఛాపురం, నియోజకవర్గాల రైతులు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. సకాలంలో వానలు లేకపోవడం వలన రైతులు తమ భూములను వదిలి కార్మికులుగా ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దాన ప్రాంతాలు కలిగిన, పలాస, వజ్రపుకొత్తూరు, మందస, కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం 7 మండలాలు కిడ్నీ వ్యాధులు భారిన పడి వందల సంఖ్యలో ప్రజలు మృతి చెందుతున్నారని వారు వాపోయారు. వంశధార నదీ జలాలు కేవలం 10 కిలోమీటర్లు దూరం లోనే వున్నాయని, ఈ పది కిలోమీటర్లు ఛానల్ ఏర్పాటు చేయగలిగితే మందస మండలంకు పాక్షికంగా, సోంపేట మండలంలో సుమారు 100 గ్రామాలు సస్యశ్యామలంగా మారుతాయని అన్నారు. కాలువలు తవ్వగలిగితే చాలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని గ్రామాలకు సాగునీరు చేరుతుందని పేర్కొన్నారు.అదే విధంగా సుమారు 1800 కోట్లు రూపాయలు ఖర్చు చేయగలిగితే ఇచ్ఛాపురం, పలాస నియోజక వర్గాలలో వంశధార నీరుతో రెండు పంటలు పండుతాయని అలాగే కిడ్నీ వ్యాధుల సమస్య శాశ్వతంగా పరిష్కరించ బడతాయన్నారు. వ్యవసాయం అభివృద్ధి చెందితే దేశాభివృద్ధి గననీయముగా పెరిగి దేశ జీడీపీ వృద్ధి చెందుతుందని దేశానికి అన్నము పెట్టే రైతులు అప్పులు బారిన పడి ఆత్మహత్యల పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వంశధార రిజర్వాయరు ప్రధాన సమస్య నేరేడు బ్యారేజు ఒడిశా, ఆంధ్ర జలాలు వాటా ప్రాప్తిగా చెరో 57.1/2, టీఎంసీ లు ఇందులో ఆంధ్రప్రదేశ్ వాడుతున్నది 20 టీఎంసీ లని మిగిలినది సముద్రంలో కలుస్తున్నదన్నారు. మిగిలిన 37.1/2 టీఎంసీ నీటిని రైతులకు అందించ గలిగితే శ్రీకాకుళం జిల్లా మొత్తానికి రెండు పంటలు పండి రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. వంశధార సరిహద్దు భూ వివాదం ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రంనకు సంబంధించినదని ఈ రెండు రాష్ట్రాలు ఒకే గొడుగు క్రింద ఉన్నందున సరిహద్దు సమస్య సులువుగా పరి ష్కారం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి వంశధార జలాలు ఇచ్ఛాపురం వరకు పొడిగించేందుకు కృషి చేయాలని మాధవ్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వంశధార సాధన కమిటీ అధ్యక్షులు మార్పు మన్మధరావు, నల్ల హడ్డి, కొర్ల హేమారావు చౌదరి, వాయిలపల్లి మాధవరావు, దుంపల వైకుంఠరావు, భైరిశెట్టి గున్నయలు ఉన్నారు.

ఎంజేపీ పాఠశాలకు నాలుగు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని స్థానిక ఎంజెపి పాఠశాలకు గోపినాథపురం గ్రామానికి చెందిన సత్తారు లక్ష్మణరావు అనే మాజీ సైనికుడు నాలుగు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు అందించినట్లు ఆయన వివరించారు. విద్యార్థులు ఉక్క పూతతో, దోమలతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఈ ఫ్యాన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు మాజీ నీటి సంఘం అధ్యక్షులు సత్తారు వెంకటరమణ ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

గణపతి నవరాత్రుల్లో మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వండి : జె.బి.టి వ్యవస్థాపకులు

విశాలాంధ్ర - జలుమూరు : ఈనెల 27న జరిగే గణపతి నవరాత్రుల్లో ప్రతి కుటుంబ సభ్యులు మట్టి బొమ్మలను వినియోగించాలని సారవకోట మండలం ఆవలంగి జేబీటీ పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ అన్నారు. బుధవారం అవలింగి బుడితి చీడిపూడి గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులచే మట్టి విగ్ర హాలతో ర్యాలీ నిర్వ హించారు. ఈ సంద ర్భంగా మోహన్ గాంధీ మాట్లా డుతూ గత 12 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 1000 మట్టి విగ్రహాలను ఉచితంగా ప్రజలకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు.

అచ్చెన్నాయుడును మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చెయ్యాలి

- వ్యవసాయ శాఖలో జరుగుతున్న అవినీతిపై దర్యాప్తు చేపట్టాలి
- రైతుల పనిముట్లు లోను అవినీతికి పాల్పడుతున్న మంత్రి అచ్చన్న
- రైతంగానికి 2019లో ఇన్సూరెన్స్ సబ్సిడీ అందజేసింది వైసీపీ ప్రభుత్వమే
- టెక్కలిని జిల్లా కేంద్రంగా చేస్తానని హామీ ఇప్పుడు ఏమైంది...?
- వ్యవసాయ శాఖలో అవినీతి తిమింగలం కింజరాపు అచ్చెన్నాయుడే
- వైసిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్

విశాలాంధ్ర - టెక్కలి : వ్యవసాయ శాఖలో మంత్రిగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు అవినీతిపై బహిరంగ దర్యాప్తు చేపట్టి మంత్రివర్గం నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని వైసిపి టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక టెక్కలి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా, పొటాషియ, డిఏపి అందజేసి ఆదుకోకుండా రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీ ఇవ్వకుండా ప్రైవేటీ దళారులు ను అడ్డుపెట్టుకొని అధిక ధరలతో సొమ్ము చేసుకుంటూ రైతులుకు వెన్నుపోటు పొడిచేది వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడేనని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు రైతులు పట్ల కనీస చిత్తశుద్ధి లేదన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వైఫల్యం వలన కేంద్రం ద్వారా రావలసిన సరుకులు కూడా రాలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. 50 శాతం డబ్బులు రూపంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించడానికే సరిపోయిందని ఇక రైతులుకి ఏం న్యాయం చేయగలరని ప్రశ్నించారు. ఇటీవలే సోమవారం జరిగిన ర్యాలీలో రైతులకు పెద్ద ఎత్తున పాల్గొనడం వల్ల స్పందించి వ్యవసాయ శాఖ మంత్రి రాత్రికి రాత్రి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఓ అబద్ధపు ప్రెస్ మీట్ నిర్వహించారని, రాష్ట్రంలో ఎరువులు కొరత లేదని అన్ని ప్రదేశాలలో ఎరువులు అందజేయాలని చెప్పడం శభాష్ అని అంటూ వైసీపీ ర్యాలీ చేయడం వలనే రైతులకు ఇకనుండి అయినా న్యాయం జరుగుతుందని సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఇంత వరకు రైతులకు నీరు లేక అనేక కష్టాలు పడ్డారని కానీ వాతావరణం సహకరించిందని కానీ ఇప్పటివరకు రైతులకు ఎరువులు ఎందుకు అందజేయలేదని నిలదీశారు. బ్లాక్ మార్కెట్ లో ఉన్న అచ్చన్న దళారుల వద్ద విపరీతంగా టన్నులు టన్నులు దొరుకుతున్నాయని, బ్లాక్ మార్కెట్లో రైతులను మోసం చేసి ఒక యూరియా బస్తాకు 650 రూపాయలు అమ్ముతూ సొమ్ము చేస్తున్నారని వాపోయారు. మొన్న జరిగిన టిడిపి ప్రెస్ మీట్ లో ఏమీ తెలియని నాయకులు తప్పుడు మాటలు మాట్లాడడం సరికాదని, పదవులు కోసం మంత్రి చెప్పిన మాటలు అన్నీ వింటూ, ఆయన చెప్పింది చేస్తూ ఉండడం మీకు అలవాటని కొన్ని విషయాలు మీకు తెలియకపోతే తెలుసుకునే మాట్లాడాలని టిడిపి నేతలకు తిలక్ హెచ్చరించారు. గత టిడిపి ప్రభుత్వంలో తితిలి తుఫాన్ సమయంలో ఎక్కడైనా రైతులు నష్టపోయి ఉంటే వారికి తప్పనిసరిగా ఇన్పుట్ ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తామని అన్నారని, మరి నియోజకవర్గంలో ఏ ఒక్క రైతుకైనా అందజేశారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రైతులకు ఇన్పుట్ సదుపాయం కల్పించి ఇన్సూరెన్స్ చెల్లించిన ఘనత వైసిపి ప్రభుత్వమే అని కొనియాడారు. ఒక్క టెక్కలి మండలానికి 39 కోట్ల రూపాయలు ఇన్పుట్ ఇన్సూరెన్స్ లు సదుపాయం కల్పించి రైతులుకు ఆదుకున్నది వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. ఆ విషయం గురించి మీకు తెలియకపోతే మీ మంత్రికి గానీ లేదా టెక్కలిలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు ప్రధాన అనుచరులుగా ఉన్న రెండు పత్రికలలో ఉన్న ఈనాడులో కీర్తికి గానీ, ఆంధ్రజ్యోతిలో ఉన్న కొల్లి శ్రీనివాసరావుని అడిగి తెలుసుకోవాలని, ఇన్పుట్ సబ్సిడీ రాకపోతే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వచ్చిందని రాసిన పత్రికలకే మీరు అడిగి తెలుసుకోవచ్చని తెలిపారు. టెక్కలి నియోజకవర్గము తోపాటు రాష్ట్రాన్ని వ్యవసాయ శాఖలో విపరీతంగా దోచుకుంటున్నారని, రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రికి నేడు అన్ని వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. మంత్రి అచ్చన్న చేసిన అవినీతులు అన్ని ఇన్ని కాదని, ఒక ఫైలు కదరాలంటే తప్పనిసరిగా తమ చెప్పిన ఫిగర్ అందించాల్సిందే అని, దాని గురించి అచ్చం నాయుడు దగ్గర ఉన్న ఓఎస్డి పోల్నాయుడిని అడిగి తెలుసుకుంటే అన్ని విషయాలను బయటకు వస్తాయని అన్నారు. అలాంటి అవినీతి మంత్రి వెనకాతల చప్పట్లు, కొడుతూ భజనలు చేస్తున్నారని టిడిపి నేతలపై వాపోయారు. వ్యవసాయ శాఖలో ఉంటూ రైతులకు అందజేయాల్సిన పనిముట్లు అన్నిటిని మింగేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తూ పేక కోశారని, ఒకే కుటుంబంలో రాష్ట్ర మంత్రి,కేంద్ర మత్రి అని రెండు పదవులను అప్పజెప్పి ఈ రాష్ట్రాన్ని అన్యాయాలతో, అక్రమాలతో, అవినీతితో కొండలు, క్రసరులు, మైనింగ్ రైతు పనిముట్లు తో సహా మొత్తం దోచుకోమని అప్పజెప్పేసారని అన్నారు. ఈ నియోజకవర్గంలో మంత్రులుగా ఉండి కనీసం దివంగనేత రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఆఫీసర్ రిజర్వాయర్ కనీసం పూర్తి చేయలేకపోయారని, టెక్కలిని జిల్లా కేంద్రంగా మారుస్తానని చెప్పారని, మరి నేడు పలాస కు కట్టబెట్టడం మీరు ఎలా చూస్తున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాల కట్టిస్తామని, పర్యాటక కేంద్రాలుగా మారుస్తామని, ఇచ్చిన మాటలను నిలబెట్టకుండా అబద్ధపు మాటలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వం చేజిక్కించుకొని నేడు అన్నిటినీ అవినీతి తిమింగలంగా మింగేస్తున్నారని ఆరోపించారు. పనిముట్లు తయారు చేసే కంపెనీలతో మధ్యవర్తత్వము వ్యవహరించి డబ్బులు వసూళ్లు చేయాలని ఆగ్రో జీఎం పై ఒత్తిడి తీసుకువచ్చి ఆ పని చేయలేను అన్న జీఎంను నెల్లూరు బదిలీ ఎందుకు చేశారని ప్రశ్నించారు. జిల్లాలో ఎక్కడ చూసినా ఏ శాఖలో చూసిన వారు పెట్టిన ఉద్యోగస్తులే అందరూ ఒక కుల వర్గానికి చెందిన ప్యూన్ నుండి కలెక్టర్ వరకు అందరూ ఆయనకు వత్తాసు పలికిన అధికారులు అని మండిపడ్డారు. అధికారముని అడ్డుపెట్టుకుని డీలర్లను తీశారని, సిఎఫ్లను తీశారని, అటెండర్లను తీశారని, ఇంటింటికి రేషన్ అందజేస్తున్న బళ్ళను తీయించారని, నైట్ వాచ్ మెన్లు తీశారని, వంట ఏజెన్సీ లను తీశారని ఇలా ఈ టెక్కలి నియోజకవర్గంలో సుమారుగా 400 మందిని తొలగించిన ఘనత అవినీతి కింజరాపు కుటుంబానికే దొరికిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురునాథ్ యాదవ్, సంతబొమ్మాలి జడ్పిటిసి సభ్యులు పాల వసంత రెడ్డి, నందిగాం ఎంపీపీ నడుపురు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు హనుమంతు వెంకటేశ్వరరావు, సంపతి రావు హేమ సుందర రాజు, తమిరి పాల్గుణ రావు, వైసీపీ నాయకులు కిల్లి అజయ్, పోలాకి మోహన్ రావు, కర్ణిక జీవన్, పేరాడ వెంకట్రావు, బమ్మిడి కూర్మారావు, వెనకాన వైకుంఠరావు, టంకాల హిమకర్, టంకాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సులు ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిద కోర్సులలో 2025-26 సంవత్సరానికి ప్రవేశానికి ధరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జె. వెంకటలక్ష్మి తెలిపారు. పలాస డిగ్రీ కళాశాలలో నిపుణులైన అద్యాపక బృందంతో తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నామన్నారు. తమ కళాశాలలో బి.ఎ(హిస్టరీ), బిఎస్సీ (మాథమెటిక్స్), బిఎస్ సి(జువాలజీ), బికాం (కంప్యూటర్ అప్లికేషన్) వంటి కోర్సులలో ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థులు ధరఖాస్తులు చేసుకో వాలన్నారు. తమ కళశాలలో అర్హత, అనుభవం కలిగిన అద్యాపకులచే బోధన, ఎస్.ఎస్.ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కెరీర్ గైడెన్స్, సెల్ వంటి సౌకర్యాలు, వసతి, స్కాలర్షిప్ల నదుపాయం, విశాలవంతమైన లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, పలు కంపెనీలలో ఉపాది అవకాశాలుకు జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కోసం కళశాలను ప్రత్యక్షంగా సంప్రదించాలని ఆమె కోరారు.

బ్యాటరీ బైక్ నుంచి పొగలు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని స్థానిక సాయిబాబా ఆలయం సమీపములో ఒక్కసారిగా ఓ ఎలక్ట్రికల్ వాహనం నుండి భారీ పొగలు వచ్చిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దుకాణ యజమానులు రోడ్లపైనే వాహనాలకు చార్జింగ్ పెట్టి వదిలేయడంతో అది చార్జింగ్ పరిధి దాటి షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయని స్థానికులు అంటున్నారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ఇలాంటి బ్యాటరీ వాహనాలు నడిపేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే ఎలాంటి ప్రమాదాలకైనా తోవతీస్తుందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు నకిలీ బ్యాటరీ వాహనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

శ్రీవరి పద్ధతిలో సిరుల దిగుబడి

విశాలాంధ్ర - సోంపేట : శ్రీవరి పద్ధతిలో వరి పంటను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ప్రకృతి వ్యవసాయం సోంపేట మండల ఇన్చార్జ్ కుమారి తెలిపారు. ఈ మండలం జీడిపుట్టుగ గ్రామంలో శ్రీవరి పద్ధతి సాగును గూర్చి రైతులకు వివరించారు. లైన్ల వారీగా నాట్లు వేయడం శ్రీవరి పద్ధతిలో కీలకమని అన్నారు. దీని వలన ఎకరాకు 38 నుంచి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుందని అన్నారు. అలాగే కలుపు సమస్యను అధిగమించవచ్చని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడి, అధిక దిగుబడులు సాధ్యమయ్యే ఈ పద్ధతిని రైతులు అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, హైమావతి, పుష్ప, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులకు మహిళల పట్ల గౌరవం లేదు

- మహిళలను కించపరిచిన "చింతాడ" బహిరంగ క్షమాపణ చెప్పాలి
- టిడిపి మహిళా శక్తి డిమాండ్

విశాలాంధ్ర - ఆమదాలవలస : వైయస్సార్ సిపి నాయకులకు మహిళల పట్ల గౌరవం భక్తి భావం ఏ మాత్రం లేదని ఇష్టానుసారం మహిళల పట్ల చులకనగా మాట్లా డుతూనే విధానం వారితీరుకు నిదర్శనమని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతాసాగర్, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, పట్ట ణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, తెలుగు మహిళా నాయకురాలు ఎన్ని శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆముదాలవలస నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం టిడిపి పార్టీకి చెందిన మహిళలు శక్తి నాయకులు మాట్లాడుతూ ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ పై తప్పుడు ప్రచారం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వైయస్సార్సీపి నాయకులు చింతాడ రవికుమార్ టిడిపి మహిళలపై ఫోటోలు మార్ఫింగ్ చేసి లేనిపోని నిరాధారమైన ఆరోపణలు చేశారని మండిపడ్డారు. మహిళలపై చులకనగా మాట్లాడిన వైకాపా ఇన్చార్జి చింతాడ రవికుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలని, కాకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కుటుంబ సభ్యులతో దేవా లయాలకు వెళ్ళకూడదా, టిడిపి మహిళలు అంతా కుటుంబమేనని అటువంటి కుటుంబ సభ్యులతో శాసనసభ్యులు దేవాలయాలకు వెళ్లి వారితో ఫోటోలు తీయించుకుంటే, ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి తప్పు గా వైకాపా నాయకుడు చిత్రీకరించడం సబబు కాదని ఆవేదన చెందారు చెందారు. ఇటువంటి తప్పుడు ఆలోచనలతో వైఎస్ఆర్సిపి నాయకులు ఉండటంవల్లే వారికి రాష్ట్రంలో 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశా రని తెలిపారు. ఆయన చేసిన తప్పుడు ఆరోపణల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పకుంటే వైసీపీ కార్యాల యం ముట్టడికి వెనుకాడమని వైసీపీ కార్యాలయం ముట్టడికి వెనుకాడమని హెచ్చరించారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత సోదర భావంతో పుణ్యక్షేత్రాలకు నియోజకవర్గ మహిళలం దరినీ తీసుకొని వెళ్లారని తెలిపారు. మా ఎమ్మెల్యే తో ఫోటోలు దిగడం తప్పేంటి అని ప్రశ్నించారు. అంతేకా కుండా నియోజకవర్గంలోని మహిళలందరూ తన సొంత ఆడబిడ్డల గౌరవించి భోజనం పెట్టి చీరా సారె ఇచ్చారని స్పష్టం చేశారు. మా భుజం పైన ఎమ్మెల్యే చేయి వేస్తే మాకు ధైర్యం అని, అదే భరోసా అని తెలి పారు. సమావేశంలో మాజీ మాజీ కౌన్సిలర్లు జీవీ రాజ్యలక్ష్మి, కింజారాపు సుప్రియ,సరుబుజ్జిలి మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు పేడాడ మణమ్మ, పొందూరు మహిళా టిడిపి అధ్యక్షురాలు పైడి విజ యలక్ష్మి, మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, లతో పాటు నియోజకవర్గ టిడిపి మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

మద్యం సేవించి ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మద్యం సేవించి ప్రమాదానికి కారకుడైన ఓ లారీ డ్రైవర్కు 60 రోజుల జైలు శిక్షను సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విధించారని ఎస్ఐ వి. సందీప్ కుమార్ తెలిపారు. సోమవారం అర్ధరాత్రి విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంకు చెందిన డ్రైవర్ నాగరాజు సిమ్మెంటు లోడ్తో లారీని మద్యం సేవించి రాంగ్ రూట్లో నడుపుతూ ఎదురుగా వస్తున్న ఒడిశాకు చెందిన లారీని కింతలి మిల్లు జంక్షన్ జాతీయ రహదారిపై ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఒడిశాకు చెందిన లారీ డ్రైవర్, క్లీనర్ గాయపడ్డారు. డ్రంకన్ డ్రైవ్ కేసులో లారీ డ్రైవర్ నాగరాజును మంగళవారం మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఈ శిక్ష విధించారని ఎస్ఐ చె ప్పారు.

చల్లవానిపేటలో రాజీవ్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - జలుమూరు : మాజీ భా రత ప్రధాని దివం గత రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలను జలుమూరు మండలం చల్లవానిపేట ఎమ్మెస్ ఎన్ పాఠ శాలలో బుధవారం జరిగింది. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నరసన్నపేట నియోజక వర్గ ఇన్చార్జ్ మామిడి సత్యనారాయణ పూలమాలవేసి నివాళు లర్పించారు. సందర్భంగా సత్య నారాయణ మాట్లా డుతూ భారతదేశంలో ఆయన పదవీకాలంలో సాంకేతిక అభివృద్ధి అనేక ఆధునిక ప్రణాళికలు దేశా నికి అందజేశారని అన్నారు. మండ లానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

ప్రపంచ నాగరికతకు ఆనవాళ్లు సిక్కోలు

చాయ్‌పే చర్చలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రపంచ నాగరికతకు ఆనవాళు సిక్కోలు జిల్లాలో ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. నగరంలోని గాంధీమందిరంలో బుధవారం చాయ్‌పే చర్చ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ సమరయోధుల త్యాగాల మూలంగా త్రివర్ణపతాకం ఎగురుతున్న గాంధీమందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతివనంలో తమ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర పోషించిన మహనీయులను భావితరాలకు గుర్తుచేసేవిధంగా గాంధీ మందిరం ఉందని, అద్భుతంగా మందిర నిర్మాణం, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన కమిటీ ప్రతినిధులకు మాధవ్ అభినందించారు. దేశంలో పేరొందిన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు శ్రీకాకుళం జిల్లాలో ఉండటమే కాకుండా ప్రపంచ నాగరికతకు కేంద్ర బిందువు శ్రీకాకుళం కావడం శుభపరిణామమన్నారు. ప్రపంచంలో ఏ ప్రాంతానికి వెళ్లినా సిక్కోలు వాసులు సామాన్య కార్మికుడి నుంచి వివిధ రంగాల నిపుణుల వరకు ఉన్నారని ఆయన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా కాదని.. వెనుకకు నెట్టేసిన జిల్లాగా మాధవ్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికాలో పోరాటం సాగించి అదే పోరాటాన్ని మనదేశంలో కూడా చేసి విజయం సాధించారన్నారు. దేశంలో కేవీఐసీని స్థాపించి ఉపాధి మార్గాలకు గాంధీ వెలుగుచూపారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు మేథావులతో వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ మందిర కమిటీ సమన్వయకర్త ఎం.వి.విఎస్.శాస్త్రి మాట్లాడుతూ కొద్ది పాటి వర్షానికే ఆర్టీసీ కాంప్లెక్స్ మునిగిపోతుందని, దీనిని ఆధునికీకరించేందుకు బీజేపీ పాలకులు కృషిచేయాలని కోరారు. జాతీయభాష హిందీ నిర్లక్ష్యాన్ని గురికాకుండా చూడాలని అంబేద్కర్ వర్సిటీ మాజీ పాలకమండలి సభ్యులు బరాటం లక్ష్మణరావు సూచించారు. విద్యావేత్త డా.నిక్కు అప్పన్న మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కొమ్ము రమణమూర్తి, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన, మత్స్యకార ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి, రవాణా సౌకర్యం మెరుగుపర్చాలని కోరారు. జిల్లా ప్రగతికి అభిప్రాయాలు కోరడం మంచి నిర్ణయమని, అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా చూడాలని జామియా మసీదు కమిటీ పూర్వాధ్యక్షుడు మహిబుల్లాఖాన్ అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా కృషిచేయాలని లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి నటుకుల మోహన్, విశ్రాంత టెలికాం అధికారి నక్క శంకరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురపు తేజేశ్వరరావు, రాష్ట్ర నేతలు పైడి వేణుగోపాలం, పూడి తిరుపతిరావు, జిల్లా నేతలు బిర్లంగి ఉమామహేశ్వరరావు, నారాయణరావు, గొలివి కరుణాకరరావు, పండి యోగేశ్వరరావు, పైడి రాజారావు, పైడి సాంబమూర్తి, మహిళామోర్చ నేతలు శవ్వాన ఉమామహేశ్వరి, పేడాడ సూర్యకుమారి, వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ గవర్నర్ గేదెల ఇందిరాప్రసాద్, వాకర్స్ ప్రతినిధులు ఎస్.జోగినాయుడు, గేదెల లక్ష్మి, బీజేపీ నేతలు, కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - పలాస : వర్షాలు కురుస్తున్న తరుణంలో దోమలు వృద్ధి చెందుతాయని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని రెంటికోట వైద్యాధికారి డాక్టర్ టి.సునీల్ కుమార్ అన్నారు. బుధవారం పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ దోమల దినోత్సవం పై ర్యాలీ చేపట్టారు. అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ మారుమూల గ్రామం తీసుకున్న దోమల సమస్యలు అనేవి సహజంగా ఉంటున్నాయని, వీటిని నిర్మూలించడానికి ప్రజలు, ప్రభుత్వాలు ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమం చేపట్టడం ద్వారా నిర్మూలించ వచ్చున్నారు. వారం రోజులు పైబడిన నీటి నిల్వలను తొలగించాలని, దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మందుల పిచకారి చేయాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఆదమ్మ, సూపర్వైజర్ బి.పద్మావతి, ఫార్మసీ ఆఫీసర్ బోనెల గోపాల్, ఎస్టిఎస్ సూపర్వైజర్ సేనాపతి కోటేశ్వరరావు, స్టాఫ్ నర్స్ రాజేశ్వరి, మేరీ బాయ్, త్రివేణి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తే విజయం సాదించగలరు

ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజకుమార్

విశాలాంధ్ర - పలాస : విద్యార్ధులకు ఇంటర్మీడియట్ దశ అనేది చాలా కీలకమైనదని ఆ దశలో వత్తిడిని జయిస్తేనే విజయం సాదించగలరని ప్రముఖ వైద్యులు హెచ్.రాజకుమార్ అన్నారు. బుధవారం కాశీబుగ్గ శ్రీ విద్యావాహిని ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగతోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడి, కదలిక, ఆహార నియమాలు పాటించడంతో పాటు తగినంత విశ్రాంతి తీసుకొని ఆరోగ్య సూత్రాలు పాటించిన నాడే చదువులో రాణించి విద్యార్థులు సాధించాలనే లక్ష్యాలను చేరుకోగలరన్నారు,. అందువల్ల ముందుగా విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అనంతరం గత ఏడాది పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంసతిక కార్యక్రమాలు అద్యాంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాడెంట్ పైల తిరుమలరావు, డైరెక్టర్లు మన్మధరావు, సంధ్యారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఖగేశ్వరరావు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు ఉచిత సేవలందిస్తున్న బి.ఎస్.ఎన్.ఎల్

విశాలాంధ్ర - నరసన్నపేట : భారత దేశ ప్రజలకు ఉచితంగా భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) ఉచితంగా సేవలు అందిస్తోందని బిఎస్ఎన్ఎల్ జెటిఓ, క్రాంతికుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా బిఎస్ఎన్ఎల్ సంస్థ పురోభివృద్ధి, రాబోవు రోజుల్లో చేపట్టబోయే వివిధ పథకాలు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్, శాంతి హేమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెటిఓ, క్రాంతికుమార్ మాట్లాడుతూ తక్కువ రేడియేషన్ విడుదల చేస్తూ, వాయిస్ మేసేజ్, బ్రాడ్ బ్రాండ్, ఫైబర్‌నెట్, వాయిస్ డేటా అందచేస్తూ, అతి తక్కువ ధరలకు నాణ్యత కల్గిన సిమ్‌లను అందచేస్తుందని తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు, విధ్యార్ధులకు ఉచితంగా సిమ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డా.పి.అన్నాజీరావు, డా.జి.రవికుమార్, డా.పూజా భరధ్వాజ్, డా.పి.త్రినాధరావు, పవిత్ర, కృష్ణవేణి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - పలాస : కూటమి ప్రభుత్వం ఇటీవల తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి భాస్కరరావు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో తొలగించిన 1.458 దివ్యాంగ పింఛన్లు చాలా మంది తీవ్రమైన వైకల్యంతో బాధపడుతున్నటు వంటి వారే ఉన్నారని తెలిపారు. సకలాంగులు దివ్యాంగులుగా పింఛను పొందుతున్న వారిని తొలగించకుండా తీవ్రమైన వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను తొలగించడం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన పెన్షన్లకై ఆపీల్ పేరుతో మళ్లీ దివ్యాంగులను ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిప్పడం దారుణమని,ఇది దివ్యాంగులకు చేసిన అన్యాయమని చాలా బాధాకరమని ఆయన వాపోయారు. తక్షణమే ప్రభుత్వం స్పందిస్తూ దివ్యాంగులకు న్యాయం చేయవలసిందిగా జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి భాస్కరరావు కోరారు. అలాగే ఎయిర్ పోర్ట్ అథారిటీ వారి సి.ఎస్.ఆర్ నిధులతో కొనుగోలు చేసిన ఉపకరణాలు పలాస నియోజకవర్గంలో తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు.

రాష్ట్ర స్థాయి మెరిటోరియస్ అవార్డుతో డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌కు విజయవాడలో పురస్కారం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : విజయవాడలో బుధవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతీ క్యాడర్ నుండి ప్రతిభావంతులను గుర్తించి రాష్ట్రస్థాయి మెరిటోరియస్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులకు రాష్ట్రంలోని నాలుగు జోన్ల నుండి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. జోన్ -1లో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ విభాగం నుండి శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం కురుడు పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి మెరిటోరియస్ అవార్డుకు ఎంపికై విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. ఈ అవార్డును పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా.టీ. దామోదరనాయుడు మరియు అడిషనల్ డైరెక్టర్ డా. వై.సింహాచలం చేతులమీదుగా డాక్టర్ కిరణ్‌కుమార్ స్వీకరించారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రము ఖులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఆయన తండ్రి, ప్రముఖ న్యాయవాది లేఖినేని శ్రీనివాసరావు హాజరై కుమారుడు అందుకున్న గౌరవాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం విశేషంగా నిలిచింది.డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ రాష్ట్ర స్థాయి మెరిటోరియస్ అవార్డు అందుకోవడం కోటబొమ్మాళి ప్రజలకు గర్వకారణమైంది. కాగా అహర్నిశలు రైతుల సేవలతో నిమగ్నమై అందరి మన్ననలు పొందిన కిరణ్ కుమార్ నేడు రాష్ట్రస్థాయి పురస్కారం కూడా పొందడం కోటబొమ్మాళి మండలానికి గర్వకారణమని సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గిరిజన గ్రామాల్లో పర్యటన

విశాలాంధ్ర - హిరమండలం : పాతపట్నం మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గురువారం బాబు షూరిటీ... మోసం గ్యారంటీ... రీ కాల్ చంద్రబాబు మేని ఫెస్టో అనే ఇంటింటి ప్రచార కార్యక్రమం మండలంలోని పెద్దగూడ పంచాయతీ పరిధిలో దబ్బగూడ గ్రామం, పెద్దగూడ గ్రామాలలో బుధవారం ఇంటింటి ప్రచారం మాజీ ఎమ్మెల్యేరెడ్డి శాంతి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ, సర్పంచ్ సవర నందిని శైలాస్, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు పెద్దింటి గోపాలం, ఉప సర్పంచ్, సవర జమ్మయ్య, సవర బాపాయ్య, సవర మాసయ్య, కొండ రాగోలు సర్పంచ్ ముకళ్ళ చిన్నయ్య, హిరమండలం గ్రామ ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎక్స్ జెడ్పిటిసి ప్రతినిధి లోలుగు లక్ష్మణరావు చెక్క బాలకృష్ణ, నక్క ఆనందరావు, గొర్లె తిరుపతిరావు పొట్నూరు సింహాచలం వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

కథల పోటీల్లో బెందాళం... సిద్ధార్ద్ ప్రతిభ

విశాలాంధ్ర - కవిటి : పురిమళ్ల ఫౌండేషన్ ఖమ్మం వారు జాతీయస్థాయిలో నిర్వహించిన బడి పిల్లల కథల పోటీల్లో కవిటి మండలం ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బెందాళం సిద్ధార్ద్ ప్రతిభ కనబరిచారు. విద్యార్థి రాసి పంపించిన మొక్క వోని దీక్ష అనే కథ పోటీలో 312 మంది విద్యార్థులతో పోటీ పడి టాప్ టెన్ విజేతలలో ఒకరిగా ఎంపికైనాడు. ఈ సందర్భంగా ఆయన్ని మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి, పాఠశాల హెచ్ఎం సిహెచ్ ఈశ్వరరావు, సర్పంచ్ కాయ దమయంతీ భీమసేన, ఉపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు, ఎస్. కృష్ణ, సింహాచలం, అప్పలరాజు, ఎం.గోపి, దేవ రాజు, ఎస్ఎంసీ చైర్పర్సన్ ఆర్. చిరంజీవమ్మ, బడే మాధవరావు, పి.చంద్రశేఖరం, పి.సత్యనారాయణ, ఆర్.లోకనాథం, పి.వెంకటరావు, కృష్ణారావు తదితరులు అభినందించారు.

పదోన్నతీ..హర్షం

విశాలాంధ్ర - కొత్తూరు : లబ్బ పాఠశాల ఉపాధ్యాయులు, కొత్తూరు రచయితల వేదిక కార్యవర్గ సభ్యులు అల్లెన వెంకట రమణ మూర్తి దిలీప్ రాజా పట్నాయక్ కు పదోన్నతి లభించుట పట్ల కొత్తూరు రచయితల వేదిక అధ్యక్షులు కలమట శ్రీరాములు, వ్యవస్థాపక అధ్యక్షులు కుదమ తిరుమలరావు, సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. సీతంపేట ఐ.టి.డి.ఎ. కార్యక్రమంలో జరిగిన పదోన్నతుల ప్రక్రియలో ఆయన తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. దిలీప్ పట్నాయక్ గత పద్దెనిమిది సంవత్సరాలుగా సెకండరీ గ్రేడ్ టీచర్ సమాన స్థాయి గల గ్రేడ్ టు తెలుగు

పండిట్ గా సేవల నందిస్తున్నారు. ఇంకా పన్నెండు సంవత్స రాల సర్వీసు కలిగియున్న పట్నాయక్ మరింతగా భాషాభివృద్ధికి తోడ్పాటు అందించ గలరని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధికి ఆదర్శంగా నిలిచారు : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : అభివృద్ధి కోసం తమ ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించి దాతలు ఆదర్శంగా నిలిచారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస తహసిల్దార్ కార్యాలయంలో కాశీబుగ్గ ఫ్లై ఓవర్ రైల్వే వంతెన నిర్వాసితులకు సూది కొండ వద్ద లాటరీ పద్ధతిలో ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంట పట్టణాలకు ఆభరణంగా ఉన్న ఫ్లై ఓవర్ వంతెన పనులు తన తండ్రి ఎమ్మెల్యే శివాజీ హయాంలో ప్రారంభించారని అప్పట్లో నిర్వాసితులకు న్యాయం జరగకపోవడంతో కాలయాపన జరిగిందన్నారు. మరలా తెలుగుదేశం పాలనలోనే తన హయాంలో నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కృషి చేశానని తెలిపారు. వంతెన నిర్మాణం పనులు పూర్తయితే ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని అన్నారు. పలాస ప్రాంతా అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, పార్టీలకతీతంగా పనిచేస్తున్నమన్నారు. గత ప్రభుత్వ పాలకులు గాలి మాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అభివద్ధి పనులు మంజూరు చేయడం ఎంత ముఖ్యమో వాటి బిల్లులు గుత్తేదారులకు ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని, గత ప్రభుత్వంలో పనులు చేయించుకొని బిల్లులు ఇవ్వకపోతే ఆ పనులు ఎలా పూర్తి చేసినట్లవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గత ప్రభుత్వ పాలకులకు ప్రశ్నించారు. ఫ్లై ఓవర్ వంతెన పనులు తాము చేస్తే కూటమి నాయకులు హంగామా

చేస్తున్నారని గత పాలకులు విమర్శిస్తున్నారని, గత పాలకులు అరకొర పనులు చేయించి గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత గుత్తేదారులకు ఇవ్వాల్సిన ఆరు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించి, ఆర్ బి పనులు పూర్తి చేసేందుకు 42 కోట్ల రూపాయలు నిధులు కేంద్రం నుంచి తీసుకు వచ్చామన్నారు. అనుభవం ఉన్న గతంలో పనిచేసిన కాంట్రాక్టర్ కు తిరిగి అప్పగించి పనులు పూర్తి చేయిస్తున్నామని, బిల్లులు ఇవ్వని వారు పూర్తి చేశారంటారా, బిల్లులు అందించి పనులు పూర్తి చేస్తున్న కూటమి ప్రభుత్వం చేసినట్లు అవుతుందో వారి విజ్ఞతకే విడిచిపెడుతన్నానన్నారు. కిడ్నీ ఆసుపత్రి ని గత పాలకులు నిర్మించినవృటికీ సిబ్బందికి కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత తాను జీతాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో 9 మంది నష్ట పరిహారం పట్టాలు కూడా ఇవ్వకుండా గత పాలకులు ఎంతో ఇబ్బందులకు గురి చేశారని నేడు వారికి నష్టపరిహారంతో పాటు పట్టాలు అందించామన్నారు. ఫ్లై ఓవర్ వంతెన నిర్వాసితులకు నష్ట పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు అందిస్తామని తన తండ్రి గతంలో హామి ఇచ్చారని దానిని కూటమి ప్రభుత్వం హయాంలో నిజమైందన్నారు. వంతెన నిర్మాణానికి తమ స్థలాలను అందించిన నిర్వాసితులకు దన్యవాదాలు తెలుపుతున్నానని, అభివద్ధికి అడ్డుపడడమే తప్ప సహకరించే వారు లేరని కాని నిర్వాసితులు అందుకు బిన్నంగా అభివద్ధికి సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులు గుర్తించే బాధ్యతను అధికారులకు అప్పగించి నిజమైన లబ్దిదారులకు నష్టపరిహారం, ఇళ్ల స్థలాలు అందిస్తున్నామన్నారు. తాము అభివద్ధి, సంక్షేమం ద్యేయంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జె.వెంకటేషన్, తహసిల్దార్ వి.కళ్యాణ్ చక్రవర్తి, పిటిపిసి చైర్మనన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మనన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు లోడగల కామేశ్వరరావు యాదవ్, బడ్డ నాగరాజు, దువ్వాడ శ్రీకాంత్, టంకాల రవిశంకర్ గుప్తా, సప్ప నవీన్,కోట్ని దుర్గాప్రసాద్, అంబటి కృష్ణమూర్తి, గాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆముదాలవలసలో మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ ఎస్ ఎన్ స్వామి తెలిపారు. కళాశాలలో బిఎ (హిస్టరీ) హానర్స్ 40 సీట్లు, బిఎ(పొలిటిక్స్) ఆనర్స్ 40 సీట్లు, అలాగే బీకాం కంప్యూటర్స్ 60 సీట్లు ఉన్నాయి అన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతే బోధన చేస్తున్నామని, సుమారు 4000 పుస్తకాలతో గ్రంథాలయం ఉందని, విశాలమైన ఆటస్థలం, ఇంటర్నెట్ సదుపాయం గల కంప్యూటర్ ల్యాబ్, బస్సు పాస్, ఎన్ఎస్ఎస్ సదు పాయం కలదని వివరించారు. ముందుగా విద్యార్థులు వారి యొక్క విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలను కళా శాల పని వేళలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఆధార్ కార్డ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్ టెన్త్ క్లాస్, ఇంటర్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

ఈ నెల 25 నుండి వృద్ధులకు ఇంటి వద్ద రేషన్ అందించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకూ వృద్ధుల ఇంటికి రేషన్ డీలర్లు వెళ్ళి, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని తహశీల్దార్, టి.సత్యన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలం లోని రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

తహశీల్దార్, సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు డిపోలను తెరచి, వినియోగ దారులకు సక్రమంగా రేషన్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరెండెంట్, పొదిలాపు శ్రీనివాసరావు, పౌర సరఫరాల శాఖ డిటి, రామకృష్ణ, రేషన్ డీలర్లు, వూణ్ణ బాలభాస్కరరావు, దండుపాటి భాగ్యలక్ష్మి, లావేటి మురళీ, బి.లక్ష్మీ, వై.చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యునిగా 'మావుడూరి'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యునిగా సత్యవరాగ్రహారానికి చెందిన పురోహితులు, మావుడూరి జగదీష్‌బాబును రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేసింది. జిల్లా దేవాదాయ శాఖ ఇంచార్జ్, కమీషనర్, కె.రామచంద్రమోహన్ విడుదల చేసిన ప్రకటనలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీగా, పొట్నూరు చిన్న వీరభద్రస్వామి, ట్రస్ట్ సభ్యులుగా, మావుడూరు జగదీష్‌బాబు, బోయిన శ్రీదేవి, కూన గాయిత్రి, దొంతుకుర్తి బాలకృష్ణ, లక్కోజు విశ్వనాధం, దుప్పలపూడి పద్మ, యరగళ్ళ సుశీల నియమతులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ట్రస్ట్ సభ్యులందరూ ఎమ్మెల్యే, బగ్గ రమణమూర్తికి కృతజ్ఞతలు తెలియచేశారు.

రాష్ట్ర అధ్యక్షులను కలిసిన నియోజకవర్గ నాయకులు

విశాలాంధ్ర - టెక్కలి : శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను బుధవారం టెక్కలి నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గ నాయకులు అట్టాడ రవి బాబ్జి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు, ఇన్చార్జులు, కార్యకర్తలను పరిచయం చేయించారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యల గురించి ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలువలో బండ రాయి బయటకొచ్చింది..
విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పదో వార్డు పెద్ద బ్రాహ్మణ వీధి చివర గల మురికి కాలువలో పెద్ద బండరాయి ఇరుక్కుపోయి 15 ఏళ్లు గడిచిందని విశాలాంధ్రలో వచ్చిన వార్తకు పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు స్పందించారు. బుధవారం స్వీయ పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బందితో బండరాయికి విముక్తి కలిగించారు. ఎంతో మంది అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లిన పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో నీరు ప్రవహించకపోవడంతో ఆ ప్రాంతంలో

దుర్గంధం వెదజల్లేది. ఇప్పటికీ దానిని తొలగించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

విద్యుత్ సరఫరాలో రేపు అంతరాయం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం గుజరాతీపేట సబ్ స్టేషన్ పరిధిలో ఆర్ అండ్ ఎం పనులు, కొత్త బ్రేకర్ల నిర్మాణ పనులను ఈ నెల 22న చేపట్టనున్నట్లు ఈఈ పి. యోగీశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా గుజరాతీపేట, తమ్మినాయుడ పేట, కేశవరావుపేట, కుశాలపురం పారిశ్రామిక వాడ ఫీడర్లు, నవభారత్ నగర్, ఫరీదీపేట, సనవలవానిపేట, ఇబ్రహీంబాద్, పూడివలస తదితర గ్రామాలకు ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడ తుందన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఇటీవల నరసన్నపేటలో జరిగిన నేషనల్ యోగ స్కూల్ ఫెడరేషన్ జిల్లాస్థాయి పోటీలలో పాల్గొన్న పట్టణానికి చెందిన పాలేపు సాయి జగదీష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అండర్ 14 యోగ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన జగదీష్ తాడేపల్లిగూడెంలో ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో పాల్గొననున్నాడు. పోటీలకు పయనమౌతున్న అతన్ని జ్ఞాన భారతి ఎడ్యుకేషన్ ట్రస్ట్ సి.ఈ.ఓ జోహార్ ఖాన్ తమ సిబ్బందితో కలిసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.బి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, వ్యాయమ ఉపాధ్యాయులు కైలాష్ కుమార్, రాము, అదనపు పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

దోమల నివారణకు ఫాగింగ్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఇటీవల కురిసిన వర్షాలకు వ్యాధులు ప్రబలకుండా కాలువల్లో దోమల వ్యాప్తి నివారణకు మున్సిపాలిటీ సిబ్బంది ఫాగింగ్ చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ ఆదేశాలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పొరిడా పర్యవేక్షణలో పారిశుధ్య సిబ్బంది ప్రతీ వీధిలో దోమల నివారణ మందును స్ప్రే చేసారు. ప్రజలు వ్యర్థాలను రోడ్లపై వేయరాదని ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బంది కోరారు.

ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టండి : ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గంలో రైతులకు ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందించాలని పాతపట్నం ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు వ్యవసాయ శాఖాధికారులను బుధవారం ఆదేశించారు. పాతపట్నం నియోజకవర్గంలో ఎరువులు కొరత పైన, రైతులు సమస్యల పైన రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్. ఢిల్లీరావు తోను, అలాగే జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఫోన్ లో మాట్లాడి పాతపట్నం నియోజకవర్గంలో ఎరువులు కొరత లేకుండా చూడాలని విన్నవించారు. కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయ శాఖ ఏడితో పాటుగా పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

'మెగా' దెబ్బకు 'ఉద్దానం' విలవిల..ఆకస్మిక తొలగింపుతో రోడ్డున పడ్డ కుటుంబాలు

విశాలాంధ్ర - సోంపేట : సుమారు మూడు దశాబ్దాలుగా ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో ఉద్దానం ప్రాంతంతో పాటు పట్టణ ప్రాంతాలు తాగునీటి పథకాల్లో కార్మికులుగా పని చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న వందకు పైగా కుటుంబాలకు 'మెగా' షాక్ తగిలింది. కొత్తగా ఈ ప్రాంతానికి ఏర్పాటు చేసిన 700 కోట్ల రూపాయల భారీ నీటి ప్రాజెక్టును నిర్మించిన మెగా కనస్ట్రక్షన్ కంపెనీ ఉద్దానం కార్మికులపై ఒక్కసారిగా వేటు వేసింది. ఒకే ఒక వాట్సాప్ మెసెజ్‌తో రెండు నియోజక వర్గాల్లోని ఏడు మండలాల్లో గల 105 మంది చిరుద్యోగులను తొలగించిన విషయం తెల్సిందే. ఈ హఠాత్ పరిణామానికి ఒక్కసారిగా కార్మికుల్లో ఆందోళన మొదలైంది. ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో ప్రజాప్రతినిధులను, అధికారులను సంప్రదించినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో గత్యంతరం లేక పలాసలో గల మహాత్ముని విగ్రహం ముందు ఆరు రోజులుగా నిరసన దీక్షను కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సైతం లెక్క చేయకుండా న్యాయం కోసం పోరాడుతున్నారు. 1997లో మొదలైన ఉద్దానం ప్రాజెక్టు నిర్వహణలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస, పలాస, వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాల్లో పంప్ ఆపరేటర్లుగా పని చేయుటకు ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్దతిలో కార్మికులను నియమించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 28 ఏళ్లుగా ఇదే ఉద్యోగాల్లో కొనసాగుతూ నెల నెలా వచ్చే సుమారు 15 వేల రూపాయలతో కుటుంబాలను పోషించుకుంటూ చిరుద్యోగులుగా చెలామణి అవుతున్నారు. మెగా వాటర్ ప్రాజెక్ట్ గత ఏడాది ప్రారంభమైన నేపథ్యంలో అప్పటి వరకు ఉద్దానం ప్రాజెక్టులో పని చేస్తోన్న సిబ్బందిని మెగా కనస్ట్రక్షన్

కంపెనీలో అధికారులు విలీనం చేశారు. ఒకే సంస్థ ఆధీనంలో మొత్తం కార్మికులందరినీ ఉంచి ఒకేసారి వారికి బిల్లులు, వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ చర్యను మెగా కంపెనీ యాజమాన్యం కూడా సమ్మతించి వేతనాలు చెల్లింపు కూడా కొంత కాలంగా చెల్లిస్తూనే ఉంది. గతంలో చెల్లించిన వేతనాల కంటే మెగా కంపెనీ తగ్గింపు వేతనాలు చెల్లించినప్పటికీ సిబ్బంది కిమ్మనకుండా ఎప్పటి లాగే తమ విధులు నిర్వహిస్తూనే ఉన్నారు.

13 అర్ధరాత్రి ఉత్తర్వులతో..:

ఈ నెల 13 అర్ధరాత్రి యూనియన్ ప్రతినిధులకు మెగా ఇన్‌చార్జ్‌ల నుంచి వచ్చిన వాట్సాప్ సమాచారంతో ఒక్కసారిగా హతాతులయ్యారు. మీకు ఇదే చివరి రోజు అని రేపటి నుంచి మరో అవకాశం చూసుకోవాలని సంస్థకు సహకరించాలని వచ్చిన సమాచారంతో 105 కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 28 ఏళ్ల అనుబంధాన్ని ఒక్క వాట్సాప్ సమాచారంతో పూర్తిగా తెంచేసారు. కంపెనీ యాజమాన్యం నుంచి కనీసం ముందస్తు నోటీసు కూడా లేకుండా తీసుకున్న చర్య పట్ల కార్మికులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

ప్రజాప్రతినిధుల వద్ద కార్మికుల గోడు

నిర్ణయం వెలువడిన వెంటనే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల ఎమ్మెల్యేలను కలిసి సమస్యను వివరించారు. హఠాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయంపై తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్‌తోను, రాష్ట్ర మంత్రి అచ్చెన్నా యుడుతోను మాట్లాడి సిబ్బంది ఎప్పటిలాగే కొనసాగించాలని, హఠాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. తమకు కూడా ఈ విషయం తెలియదని యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆగ్రహంతో రగులుతున్న కార్మికులు ప్రస్తుతం నిర్వహిస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమాలకు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని యూనియన్ ప్రతినిధులు పేర్కొంటున్నారు. దీనిపై విశాలాంధ్ర ఆర్‌డబ్ల్యుఎస్ పథకం ఇచ్ఛాపురం డీఈ మురళీకృష్ణ వద్ద మంగళవారం ప్రస్తావించగా ఆయన ఈ చర్య పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా ముందస్తు సమాచారం లేకుండా తొలగించడం సమంజసం కాదని అన్నారు. కార్మికులు ఐక్యంగా ప్రయత్నించాల్సిన అవసరం ఉందని తప్పకుండా న్యాయం జరిగే అవకాశం ఉంటుందని మురళీకృష్ణ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో మెగా కంపెనీ పలాస ఇన్‌చార్జ్ ప్రశాంత్‌వర్మ వద్ద ప్రస్తావించగా ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఇటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అధిక సిబ్బంది వలన ప్రతినెలా లక్షల రూపాయల్లో సంస్థకు నష్టం వస్తోందని పేర్కొనడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వం కొత్త ఉద్యోగాల కల్పన అలా ఉంచితే ఉన్న ఉద్యోగాలు ఊడదీయకుండా చూడడం గొప్ప విషయమని ప్రజలు పేర్కొంటున్నారు.

శానిటేషన్‌పై దృష్టి సారించాలి
జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శానిటేషన్ పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. వార్డు సచివాలయాల ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ కార్యదర్శులు, కార్పొరేషన్ సిబ్బందితో స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా శానిటేషన్ పై

బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షా కాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా తాగునీటి పైపులు పాడైతే తాగునీరు కలుషితం కాకుండా కాలువలకు దగ్గరగా ఉన్న పైపులైన్ కొంచెం దూరంగా ఉండాలని, లేదంటే తాగునీరు కలుషితమై డయేరియా, తదితరమైన వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. శానిటేషన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్ ముగ్గురు సమన్వయంతో కార్పొరేషన్ లో డోర్ టు డోర్ చెత్త కలెక్షన్, రోడ్లు క్లీనింగ్, రోడ్డు ప్రక్కన మట్టి పేరుకుకుపోతే దానిని తొలగించడం వంటి వాటిని చూడాలన్నారు. తాను వార్డుల్లో పర్యటిస్తానన్నారు. అక్టోబర్ 2న ఒక సచివాలయం అన్ని విధాలుగా శుభ్రత, తదితరమైన వాటిలో బాగుంటే ఉత్తమ వార్డు సచివాలయ అవార్డు ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది, వార్డు సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

24 నుండి జానపద సంబరాలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ నుండి జానపద సంబరాలను శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. శ్రీ మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని అదే రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని రోటరీ ఫంక్షన్ హాల్ జరుపనున్నట్లు వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనుంజయ తెలిపారు. సంగీతం, జానపదాలు, కోలాటం, సంబల్‌పూరి, భూభాగతం, కోయ నృత్యాలు, జానపద గీతాలతో కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు కళాసేవ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జానపద సంబరాల కరపత్రాన్ని ఈదుపురం శ్రీరామాలయం ప్రాంగ ణంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగాల జానకిరామ్, వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్తు గంగయ్య, ప్రచార కార్యదర్శి చలరాయి వినోద్ కుమార్, ఉప కార్యదర్శి కారింగి తులసయ్య, కోశాధికారి కొప్పల హేమంత్, ఉప కోశాధికారి కారింగి త్రినాథ్, ప్రధాన సలహాదారు తిప్పన దాలయ, సలహాదారులు బోరా రామారావు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు నిలయం... ఆ... ఉపఖజానా కార్యాలయం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : స్థానిక ఉప ఖజానా కార్యాలయం మందుబాబులకు నిలయంగా మారింది. చీకటి పడేసరికి కార్యాలయం ఎదురుగానే మద్యం దుకాణం ఉండటంతో, మందుబాబులు రాత్రి వేళల్లో ఇక్కడే మద్యం సేవిం చేందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఈ ఉప కజానా కార్యాలయం ఓ బార్ లా వాడుకుంటున్నారని స్థానికులు

అంటున్నారు. ఇటువైపు పోలీసులు కూడా కన్నెత్తి చూడటం లేదు అని, అందువలన మందు బాబులకు అడ్డు, అపు లేకుండా పోయిందని, కొందరు అసంఘీక కార్యక్రమాలు కూడా ఇక్కడ నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఇటువైపు ఒక కొన్నేసి, ఇలా బహిరంగంగా మద్యం సేవిస్తున్న మందుబాబులపై చర్యలు తీసుకోవాలని సర్వత్ర కోరుతున్నారు. కాగా ఈ ఉపఖజానా కార్యాలయ నూతన భవనాన్ని ఇటీవలే రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఇది ఇంకా వినియోగంలోకి రాకపోవడం వలనే ఇటువంటి పరిణామాలు దారితీస్తుందని మరికొందరు విమర్శిస్తున్నారు.

ప్రతి షాపు దగ్గర డస్ట్ బిన్లు పెట్టుకోవాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రతి వ్యాపారి తన దుకాణం ముందు ఒక చెత్త బిన్‌ను ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ ఎం.పి.డి.ఓ జే. ఆనంద్ రావు అన్నారు. మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో బుధవారం ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటింటికి, పాన్ షాపులకు, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి వారికి చెత్త రోడ్డుపై వేయవద్దని, అలాగే ప్రతి షాపు దగ్గర కూడా డస్ట్ బిన్నులు ఏర్పాటు చేసుకోవాలని అందరికీ అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా డస్ట్ బిన్ లలో వేస్తే ఉదయాన్నే వచ్చి గ్రీన్ అంబాసిడర్లు ఆ చెత్తను సేకరిస్తారని తెలిపారు. ఇంకా ఎవరైనా షాప్ ముందు గానీ, రోడ్లపై గాని చెత్త వేసినట్లయితే వారిపై పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరు కూడా తూచా తప్పకుండా పాటించాలని కోరారు.

డిఐసి ప్రోగ్రాం ద్వారా గ్రంథాలయాలకు డీజిటల్ డివైసెస్ వితరణ

విశాలాంధ్ర - పోలాకి : బెంగళూర్ కి చెందిన శివశ్రీ చారిటబుల్ శిక్షణ ఫౌండేషన్ కంపెనీవారు ఆర్థిక సహాయంతో కంప్యూటర్లు (2) స్మార్ట్ టీవీ (1) స్మార్ట్ ఫోన్ (1) పోలాకి శాఖా గ్రంథాలయ అధికారి మానసకు బుధవారం శిక్షణ ఫౌండేషన్ జిల్లా మాస్టర్ కె వి పి వల్లీ దేవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్

యాక్సిస్ ను కల్పించడం ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు మహిళలు స్వయం శక్తి సంఘాలు నిరుద్యోగులు పాఠకులకు డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్ గూర్చి పిడి ఎఫ్ ద్వారా ఆన్లైన్ సంబంధించి సిలబస్ ఉంటుందని తెలిపారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 16 లైబ్రరీలో ఈ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. 50 వేల మంది పాఠకులకు సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

ఐటీఐ మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో రెండు విడతల కౌన్సెలింగ్లో భర్తీకాగా మిగిలిన సీట్లను నింపేందుకు దరఖాసు లు ఆహ్వానిస్తున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్, ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకరరావు బుధవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏ ఐటీఐలో చేరాలనుకుంటున్నారో ఆ ఐటీఐలకు ఈ నెల 26వ తేదీలోగా ఐటీఐ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డౌన్లోడ్ చేసిన రిజిస్ట్రేషన్ ఫారంను, ఒరిజనల్ సర్టిఫికేట్లను సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 27వ తేదీలోగా వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఐటీఐల్లో సీట్ల భర్తీకి ఈ నెల 29న, ప్రైవేటు ఐటీఐ సీట్ల భర్తీకి ఈ నెల 30న కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. ఏ ఐటీఐలో సీటు కావాలని దరఖాస్తు చేశారో అదే ఐటీఐలో జరిగే కౌన్సెలింగ్కు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐని సంప్రదించాలన్నారు.

విద్యార్థులు ప్రయోగాత్మకంగా ఆలోచించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రయోగాత్మకంగా ఆలోచించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో రూ.25 లక్షలతో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్, ఎలక్ట్రికల్ మెజర్ మెంట్స్, నెట్ వర్కింగ్ వంటి అంశాల్లో అధ్యయ నానికి ఈ ప్రయోగశాలలు ఉపయోగపడతాయని చెప్పారు. వర్సిటీలో అత్యాధునిక పరిశోధన శాలలు, గ్రంథాలయలను ఏర్పాటుచేశామన్నారు. వర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు వీటిని సద్వినియోగం చేస కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రాజశేఖరరావు పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థుల రెండో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలను బుధవారం వర్సిటీ అధికారులు విడుదల చేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ పరీక్షలు ఈ ఏడాది ఏప్రిల్ చివరి వారంలో నిర్వహించారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీహెచ్ జనరల్ మరియు ఆనర్స్ కోర స్ లకు సంబంధించి 5,957 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరుకాగా, ఇందులో 37.58 శాతం మంది ఉత్తీర లైనట్టు డీన్ డాక్టర్ జి.పద్మారావు తెలిపారు. ఈ ఫలితాలు జ్ఞానభూమి పోర్టల్లో అందుబాటులో ఉంచామన్నారు.